నవతెలంగాణ
1
మెదక్
మంగళవారం | 31 డిసెంబర్ 2024 | www.navatelangana.com

బిక్కుసాబ్ మరణం పట్ల సీపీఐ(ఎం) నాయకుల సంతాపం

నవతెలంగాణ-కొండాపూర్



సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అసిఫ్ అలీ తండ్రి అకాల మరణం పట్ల పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు సంతాపం తెలిపారు. సోమ వారం రోజున బిక్కుసాబ్ మృతదేహాన్ని సందర్శించి.. నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి సీపీఐ(ఎం)తో వారి కుటుంబానికి అనుబ ంధం ఉన్నదని.. లాంటి కుటుంబంలో ఇంటి పెద్ద మృతి చెందడం బాధాకరమన్నారు. ఎప్పుడు వచ్చిన అభయంగా మాట్లాడి పార్టీ సభ్యుల సుఖస ంతోషాలను అడిగి తెలుసుకునే వాడని గుర్తు చేసుకున్నరు. చుక్క రాముల ుతోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్, ఎం.నర్సింలు, మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల నాయకులు వెంకన్న, ఎం.సంజీవులు, అర్జున్ తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మున్సిపాలిటీ వద్దంటూ హైవేపై నిరసన

నవతెలంగాణ-గుమ్మడిదల



పేద ప్రజలు, రైతులు అధికంగా ఉన్న గ్రామాలు గల గుమ్మడిదలను మున్సిపాల్టీగా మార్చొదంటూ అఖిలపక్షం నేతలు సోమవారం మెదక్ - హైదరాబాద్ నేషనల్ హైవే పై ధర్నా చేపట్టారు. రైతులు, ప్రజలు, నేతలందరూ రోడ్డుపై బైటాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. చివరకు పోలీసులు బలవం తంగా ఆందోళనను బలవంతంగా విరమింప జేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గుమ్మడిదల వ్యవసాయ ఆధారిత ప్రాంతం అని.. మున్సిపాల్టీగా ఏర్పాటు చేస్తే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరొక్కసారి సమాలోచన చేసి గుమ్మడిదల మండలాన్ని మున్సిపాల్టీ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు, మహిళలు తదితరులున్నారు.

ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలి

- పోరాటాల్లోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ సీపీఐ(ఎం) ముందుంటుంది
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- మహాసభల సందర్భంగా సంగారెడ్డిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి





వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని.. పోరాటాల్లోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ సీపీఐ(ఎం) ముందుంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని స్థానిక రామచంద్రారెడ్డినగర్‌లో పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరై.. వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం ఆలోచించే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో వైద్యం పూర్తిగా కార్పొరేట్ మయమైందన్నారు. పేద ప్రజలకు వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలం దరికీ మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వాలు ఆలోచించాల న్నారు. ఈ వైద్య శిబిరంలో హోప్ న్యూరో కార్డియా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రాజేష్, నర్సులు ఫార్మాసిస్టులు, సిబ్బంది పాల్గొని.. ప్రజలకు బీపీ, షుగర్ టెస్టులు ఉచి తంగా చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుఅడివయ్య, జిల్లా కార్యదర్శి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, సంగారెడ్డి కార్యదర్శి ఎం.యాదగిరి,నాయకులు రాజు, నర్సింలు, కృష్ణ మూర్తి,పద్మమ్మ,మనీ,సురేఖ, రజిత తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా

ఐదుగురికి తీవ్ర గాయాలు, పలువురికి స్వల్ప గాయాలు
మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలింపు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వ్యవసాయ కూలి నాటు వేసేందుకు తీసుకెళ్లిన ట్రాక్టర్ బోల్తా పడి కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతుకు కూలీలు రోజువారిలా ట్రాక్టర్‌లో పనులకు వెళ్లారు. పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో బీసీ కాలనీ వద్ద డ్రైవర్ అజాగ్రత్త వల్ల ట్రాక్టర్ వెనక టైరు మొట్టు ఎక్కడంతో ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ లో ఉన్న 25 మంది ట్రాలీ నుంచి కింద పడిపోయారు. కూలీలు ఒకరిపై ఒకరు పడటంతో కూలీలు పెద్ద ఎత్తున అరుపులు, కేకలు పెట్టారు. ఇది గమనించిన స్థానికులు కూలీలను హుస్నాబాద్‌లో ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఐదుగురు కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన కూలీలకు హుస్నాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహార నాణ్యత పరిశీలన



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్‌లలో ఉన్న అంగన్వాడీ సెంటర్లో చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకి మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారమే పోషక పదార్థాలను పిల్లలతో పాటు తల్లులకు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ వీధులలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ బ్లాక్ లలో శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భారంతో ఓ వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీలోని బిజిలిపురం యాదగిరి అనే వ్యక్తి ఆర్థిక భారంతో సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తూప్రాన్ పట్టణంలోని కొన్ని రోజులుగా అధిక వడ్డీల ఆశ చూపి పలువురి నుంచి కోట్ల రూపాయల తీసుకొని కొన్ని రోజులు పారిపోయి వచ్చాడు. గతంలో బిజిలిపురం యాదగిరికి డబ్బులు ఇచ్చిన బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అనంతరం కొన్ని రోజుల తర్వాత యాదగిరి జైలు నుంచి విడుదలై తిరిగి ఇంటికి వచ్చాడు. జైలు నుంచి ఇంటికి వచ్చిన అనంతరం బాధితులు డబ్బులు అడుతున్నారని సమాచారం. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఆర్థిక ఇబ్బందులతో పట్టణంలోని తన బంధువుల ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

న్యూ ఇయర్‌కు గణేష్ గడ్డ దేవాలయం ముస్తాబు


ఆలయ ఈవో ఎస్ లావణ్య



నవతెలంగాణ-పటాన్ చెరు

కొత్త సంవత్సరంను పురస్కరించుకొని జనవరి 1న గణేష్ గడ్డ విఘ్నేశ్వరుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఎస్ లావణ్య తెలిపారు. మండలంలోని రుద్రారం శివార్‌లో గల విఘ్నేశ్వరుడి ఆలయంలో ఆలయ ఈవో లావణ్య ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరం పురస్కరించుకొని జనవరి 1న తెల్లవారు జాము నుంచే విఘ్నేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తారని చెప్పారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో క్యూలైన్, అన్నదానం, మంచినీటి సౌకర్యంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మురుగునీటి సదుపాయం కోసం నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం మురుగునీరు వెళ్లడానికి డ్రైనేజీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కోరిక మేరకు నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలివ్వాలి

- కార్మికులకు రూ.26 కనీస వేతనం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం

నవతెలంగాణ-కొండాపూర్



పరిశ్రమల్లో స్థానిక యువకులకు ఉద్యోగాలివ్వాలని.. కార్మికులకు రూ.26వేల కనీస వేతనమివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో సోమ వారం ఇంటింటికీ తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి కనీస సౌకర్యాలైన ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ లాంటివి కల్పించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య జలాలతో చెరు వులు, కుంటలు చెడిపోయి పంటలు పండకుండా రైతాంగానికి నష్టం కలుగుతున్నదన్నారు. అలాంటి పరిశ్రమలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థాని కులకు ఉద్యోగాలు కల్పించ కుండా, కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమాన్యంపై రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. నరసింహులు, మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, క్రాస్, కన్సుర్గ్, యూబీ కంపెనీ కార్యదర్శి, అధ్యక్షులు కొండల్ రెడ్డి, బిక్షపతి, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కీలక ఒప్పందాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవి ద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభి వృద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థు లకు ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ అవకాశాలను అందిం చడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడు తుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్-ఆన్-చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేథతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కా రాలలో ప్రత్యేకత కలిగి ఉంది.మూడేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకా నాథ్, ఐఐ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఫక్రుద్దీన్ షేక్, దామో దర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యాలు విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గిం చడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా గీతం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు. ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేయడం కోసం ఈ అవగాహనా ఒప్పందాలు ఉపకరిస్తాయన్నారు.

కాస్తులో ఉన్న భూమికి వెంటనే పట్టాలివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



హుమ్నాపూర్ గ్రామ పేదలు గత 35 ఏండ్లుగా కాస్తులో ఉన్న ప్రభుత్వ భూమికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం న్యాల్కల్ మండ లం హుమ్నాపూర్ గ్రామ పేదల రైతులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ హుమ్నాపూర్ గ్రామంలో 25 నిరుపేద మహిళా రైతు కుటుంబాలు సర్వే నంబర్ 31లో 21ఎకరాల భూమిలో 35 ఏళ్లుగా పండ్ల చెట్ల పెంప కం చేస్తూ ఇతర పంటలు వేసుకొని వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు రెవెన్యూ రికార్డులలో పేద రైతుల పేర్లు ఎక్కించలేదన్నారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం భూములు కాస్తులో ఉన్న పేద రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, గ్రామ రైతులు నాగమణి, నర్సవ్వ, కాశవ, లాలప్ప పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించడంలో కార్యదర్శి నిర్లక్ష్యం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఖమ్మంపల్లిలో ఉపాధి హామీ కింద పాఠ శాల ప్రహరీ నిర్మించినప్పటికీ బిల్లులు చెల్లించడంలో పంచా యతీ కార్యదర్శి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామానికి చెందిన తుడుం సుభాష్ కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల చుట్టూ గ్రామ పం చాయతీ తీర్మానం మేరకు అప్పట్లో తాను నిర్మాణపు పనులు చేపట్టినట్లు సుభాష్ పేర్కొన్నారు. అందుకు సంబంధించి గ్రామపంచాయతీలో రూ.3,88,000 సంబంధిత ఖాతాలో జమ అయినప్పటికీ.. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రం బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తన దగ్గర పని పూర్తయినట్టు విద్యాకమిటీ, పాఠశాల ప్రధానోపా ధ్యాయుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ తీర్మానం కావాలని పేర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో గ్రామ పంచాయతీ తీర్మానం కాపీని సం బంధిత పీఆర్ఏఈ మధుకర్‌కు అందించానని.. ప్రస్తుతం తీర్మానం కాపీ లేదనే సాకుతో గ్రామపంచాయతీ కార్యదర్శి తనకు బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో తుడుం శాంతమ్మ ఇన్చార్జిగా ఉన్న సమయంలో తాను చేపట్టిన పనులకు బిల్లు లు చెల్లించేందుకుగాను కార్యదర్శి తన దగ్గర రూ.25వేలు తీసుకున్నారని సుభాష్ ఆరోపిం చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

రూ.1.60 లక్షల గోవా మద్యం పట్టివేత

కారు సీజ్.. నలుగురు వ్యక్తుల అరెస్ట్



నవతెలంగాణ-జహీరాబాద్

నూతన సంవత్సర వేడుకల కోసం కొంతమంది గోవా నుంచి ఇక్కడికి కారులో మద్యం బాటిళ్లను అక్రమంగా తరలి స్తుండగా జహీరాబాద్ డీటీఎఫ్ టీం, ఇతర ఎక్సైజ్ పోలీ సులు సోమవారం పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల ప్రాంతాలకు చెందిన కృష్ణ, రామ్, మారుతి అజయ్‌లు గోవా నుంచి 64 మద్యం బాటిళ్లను కారులో అక్రమంగా తీసుకు వస్తుండగా.. జహీరాబాద్ డీటీఎఫ్ టీం, ఇతర ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మద్యం విలువ రూ.1.60 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మద్యం తో పాటు ఒక కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. మరోచోట 34 బాటిళ్ల తీసుకువస్తున్న ఓ వ్యక్తి ఎక్సైజ్ పోలీ సులను చూసి.. బాటిళ్లను అక్కడే పడేసి వదిలి వెళ్లాడు. దాంతో ఆ బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ దుబ్బాక శంకం, హనుమంత్, అనుదీప్, ఇతర సిబ్బంది తెలి పారు. ఈ మొత్తం బాటిళ్లను, నిందితులను ఎక్సైజ్ జహీరా బాద్ సీఐ శ్రీనివాస్‌రెడ్డికి స్వాధీనం స్వాధీనం చేసినట్టు తెలిపారు. మద్యం బాటిల్ పట్టుకున్న ఎక్సైజ్ టీంలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విబి కమలహాసన్ రెడ్డి, మెదక్ డిసి హరికిషన్, ఏసీజీ శ్రీనివాసరెడ్డి, ఎస్.నవీన్ చంద్రలు అభినందించారు.

ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధిలో ఫరీదోద్దీన్‌ది కీలక పాత్ర

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

నవతెలంగాణ-జహీరాబాద్

వైయస్ పాలనలో ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి మంత్రిగా మహమ్మద్ ఫరీదోద్దీన్ చేసిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. ఫరీదుద్దీన్ మూడో వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆయన నివాసం వద్ద సోమవారం ఏర్పాటుచేసిన సభకు ఎంపీ సురేష్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాబీర్‌లతో కలిసి హాజరయ్యారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సౌమ్యుడు ఎల్లవేళలా అభివృద్ధి కోసం ఆకాంక్షించిన మహానాయకుడు ఫరీదోద్దీన్ అన్నారు. ఆయన సేవలను గుర్తించి గత ప్రభుత్వం కూడా ఆయనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనసభ పద్దుల కమిటీ చైర్మెన్‌గా సైతం నియమించిందన్నారు. తండ్రి బాటలోనే ఆయన తన యుడు మహమ్మద్ తన్వీర్ కూడా నడుస్తూ జహీరాబాద్ నియోజకవర్గంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకుంటున్నాడన్నారు. అనంతరం ఎంపీ సురేష్ శెట్కర్, మాజీ మంత్రి చంద్రశే ఖర్‌రావు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఫరిదోద్దీన్ బ్రిడ్జిగా నామకరణం చేయడం జరుగుతుందని ప్రకటిం చారు. జాతీయ రహదారిపై కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పా టు చేస్తామన్నారు. ప్రజల మనిషిగా ఎల్లవేళలా ప్రజల కోసం ఆలోచించిన వ్యక్తులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. గతంలో కొన్ని శక్తుల ఒత్తిడి మేరకే ఫరీదోద్దీన్ కాంగ్రెస్ పార్టీని వదిలి టీఆర్ఎస్‌లో చేరాడన్నారు. తన్వీర్ రాజకీయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో చర్చించి ఏ స్థాయి సహకారానికైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తన్వీర కాంగ్రెస్ పార్టీలో చేరినందు వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో అఖండ మెజార్టీని సాధించామన్నారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు, సెట్విన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖిజర్ యఫై, మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు మహంకాళి శుభాష్ గుప్తా, మురళీకృష్ణ గౌడ్, అల్లాడి నర్సింలు, పుర ప్రముఖులు అల్లాడి వీరేశం గుప్తా రామకృష్ణారెడ్డి, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన విద్యా విధానం-2020 రద్దు చేయాలి

- ఎండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్
- బకాయిలు తక్షణమే విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన విద్యా విధానం-2020 రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయల్ కళాశాల వద్ద స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను సోమవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ..1970లో కేరళలో ఎస్ఎఫ్ఐ ఏర్పడి న నాటి నుంచి.. నేటి వరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. సంక్షే మ హాస్టల్ విద్యార్థుల కోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశా లలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిం చాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతున్నదన్నారు. దేశంలో శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలని కృషి చేస్తుందన్నారు. బీజేపీ పభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేసున్నద న్నారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పి స్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూర మయ్యే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే మిగిలిందన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ రూ.8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉందని.. వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలన్నారు. అదేవి ధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెం బ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, అర్జున్, నాయ కులు, రవీందర్, రాజు, నవీన్ ,స్వప్న, మమత, కవిత, మానస, అంజలి, అనిత తదితరులు పాల్గొన్నారు.



రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి ధనలక్ష్మి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలను జోగిపేట జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలకు వెళ్లి వంట చేస్తున్న వారిని వివరాలు ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. వండిన భోజనాన్ని ఆమె స్వయంగా తిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సమావేశంలో వారి హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

మంగళవారం | 31 డిసెంబర్ 2024 | www.navatelangana.com

జాబ్‌మేళాకు విశేష స్పందన

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ జాబ్‌మేళాలో సుమారు 29 కంపెనీలు పాల్గొనగా.. 300 మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం హాజరయ్యారు. వివిధ కంపెనీల్లో 96 మందిని ఆయా కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఈ మెగా జాబ్‌మేళా విజయవంతం అయినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి ఉద్యోగ మేళాలు స్థానిక యువతీ యువకులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్ధులు, డాక్టర్ పి. మురళీకృష్ణ, సర్వయ్య శకుంతల మేడం, విద్యార్థి విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

హరీశ్‌రావును అయ్యప్ప పడిపూజకు ఆహ్వానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిరంలో బుధవారం చేపట్టనున్న 29వ మహాపడిపూజ, శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం, తులాభారం కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావును స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ సోమవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాజ్ పాటిల్, నాయుడు గురుస్వామి, కొత్తగొల్ల సోమశేఖర్ యాదవ్ గురుస్వామి, సున్నం రాము గురు స్వామి, కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. ముందుగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వారు చెప్పిన నీతి వాక్యాలను మరొక్కసారి గుర్తు చేస్తూనే అప్పటి పాత రోజులను స్మరించుకున్నారు. అధ్యాపకులు ఏవిధంగా దిశా నిర్దేశం చేశారో వాటి గురించి అందరూ కూడా తమ తమ జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులందరూ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. అలాగే వారిజ్ఞాపకాలను మళ్లీమళ్లీ నెమరు వేసుకున్నారు. తమను పూర్వ విద్యార్థులందరూ ప్రేమతో సత్కరించడం పట్ల ఉపాధ్యాయులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

ఈఎస్ఐ సూపరింటెండెంట్‌ను సన్మానించిన నరసింహారెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రి నూతన సూపరిండెంటెంట్ సత్యనారాయణను సోమవారం సీఐటీయూ నాయకులు నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఈఎస్ఐ హాస్పిటల్లో కార్మికులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈఎస్ఐ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతినెల జీతం వచ్చే విధంగా కృషి చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్‌కు సంగారెడ్డి జిల్లాలో వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులు వారి కుటుంబాలు నిత్యం వైద్యం కోసం వస్తున్నారన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, రామ్ రెడ్డి, ఈఎస్ఐ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓపీఎస్‌ను పునర్ధించాలని, పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని.. తెలంగాణ నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై.నర్సింలు, ప్రధాన కార్యదర్శి రాహుల్ అన్నారు. సోమవారం తెలంగాణ నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం సమావేశం జిల్లా సంఘ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని తొలగించి ఓపీఎస్ పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. పీఆర్సీని కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, బస్వరాజ్, సిహెచ్ నర్సింలు, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ఫరీదోద్దిన్ లక్ష్యం

నవతెలంగాణ-జహీరాబాద్



అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మహానేత మాజీమంత్రి మహమ్మద్ ఫరీదోద్దిన్ రాజకీయ ప్రస్థానం కొనసాగించారని ఫరీదోద్దిన్ అభిమాన సంఘం నాయకులు బీజీ సందీప్ అన్నారు. అలాంటి గొప్ప నాయకుడి మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజీ సందీప్ మాట్లాడు తూ.. ఉమ్మడిజిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా జహీరాబాద్ సంక్షేమం కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ నిజాం, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గోవర్ధన్, సమి, నవీద్, అతిక్, మోసిన్, శివ, వెంకట్, రెహమాన్ ,మోయిన్, అమ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

విస్డం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ 3వ వార్డ్, హరిజనవాడలో విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి సహకారంతో సోమవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ.. ఈ క్యాంప్‌లో సుమారు 300 మందికి పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ, షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇలా ప్రతీ పేదవాడు వైద్యం చేయించుకునే విధంగా విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం డాక్టర్ నీరజ మాట్లాడుతూ.. వెల్నెస్ హాస్పిటల్‌లో గర్భిణీ పేషంట్లకు ఆడపిల్ల పుడితే ఒక పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా డెలివరీ చేస్తున్నట్టు చెప్పారు.అలాగే బాబు పుడితే, నార్మల్ డెలివరీ అయితే రూ.10,000, సిజేరియన్ అయితే రూ.30,000 ప్యాకేజీతో డెలివరీ చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు అరవింద్, ఎల్లేష్, సురేందర్ పి.శ్రీని వాస్, కె.శ్రీనివాస్, సుభాష్, అరుణ్, సందీప్ , కె.రాజు, విష్ణు, దివాకర్, నర్సింలు, ప్రేమ్, నరేష్ ,వెల్నెస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ డా.శివరామకృష్ణ, డా.నీర జ, హాస్పిటల్ సిబ్బంది సరళ, మధుమిత, మనోజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే రేజింతల్ సిద్ధివినాయక జాతర

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ స్వయంభూ సిద్ధి వినాయక ఆలయ 225వ జాతరకు సర్వం సిద్ధమయింది. ముఖ ద్వారం నుంచి ఆలయం వరకు విద్యుత్ దీపాలతో సుంద రంగా అలంకరించారు. నేటి(31వ తేదీ) నుంచి జనవరి 4వ తేదీ శనివారం వరకు జాతర జరగనున్నట్టు ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతరలో భక్తుల కోసం 60 యజ్ఞ హెూమ గుండాలు ఏర్పాటు చేశారు. రోజుకు 240 భక్తులు యజ్ఞ హెూమ పూజల్లో పాల్గొననున్నారు. ఈ జాతరకు, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక మహారాష్ట్ర నుంచి వేలాదిమంది భక్తులు తరలి రానున్నారు. జాతరకు ఇబ్బందులు కలగకుండా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలుకే..



- సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి
- మద్యం తాగి వాహనాలు నడపొద్దు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 31 డిసెంబర్ వేడుకలకు సంబంధించి, ఎలాంటి అక్రమ మద్యం రవాణా జరగకుండా ఇప్పటికే వాహనాల తనిఖీలు ప్రారంభించినట్టు చెప్పారు. డిసెంబర్ 31వ రోజు సాయంత్రం పోలీస్ బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాయని, పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై తనిఖీలు ఉంటాయని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకలకు, పార్టీలకు, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి, సంబధిత వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఈ విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబందిత వాహన, కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా నిర్వహించుకునే ఎలాంటి కార్యక్రమా లైన తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకో వాలని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, ఆ వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సూచనలు తప్పక పాటించాలి..

జిల్లా వ్యాప్తంగా 30, 30ఏ పోలీసు యాక్ట్ అమలులో ఉందని, పోలీసుల ముందస్తు అనుమతిలేనిది, ఎలాంటి సభలు, సమావేశాలు, నైట్ పార్టీలు నిర్వహించొద్దు.

డిసెంబర్ 31 అర్ధరాత్రి పెద్దశబ్దాలతోడీజేలు, మైకులు, టపాసులు కాల్చి ఇతరులను ఇబ్బందులకు గురిచేయొద్దు.

జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా, సౌండ్స్ చేస్తూ నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మితే షాప్ యాజమానులపై కేసునమోదు చేస్తాం. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించొద్దు.

ఈ సూచనలను ఎవరైనా ఉల్లంఘిస్తూ ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలన్నారు.

గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ.. నూతన ఆశయాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. ఆనందోత్సాహాలతో, తగిన జాగ్రత్తలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బాలికలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-జోగిపేట

బాలికలు బాలురతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని జోగిపేట ఐసిడిఎస్ సీడీపీఓ ప్రియాంక సూచించారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు బాలురతో సమానమనే భావనతో ఆత్మస్థైర్యంతో ధైర్యంగా విజయం సాధించి భవిష్యత్తు కొనసాగించాలని, తల్లితండ్రుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి వుండాలన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని సూచించారు. జోగిపేట ఏఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ.. చట్టాలు, శిక్షలను వివరించారు. సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలను, సైబర్ క్రైమ్ నేరాల దృష్ట్యా జాగ్రత్త గా వుండాలి అని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్ లైన్ నెంబర్స్ ఉపయోగించాలి అని తెలిపారు. జిల్లా మహిళ సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్య, ఆరోగ్యం, బాల్య వివాహాలు, అక్రమ రవాణా,హెల్ప్ లైన్ నెంబర్స్ వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ రవిశంకర్, షి టీం సిబ్బంది,భరోసా సిబ్బంది, చైల్డ్ లైన్ కౌన్సిలర్, సూపర్వైజర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి విశేష స్పందన

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగా పరిష్కరించ టమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందిం చాలని సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మొత్తం 72 దరఖాస్తులో రాగా అందులో రెవిన్యూ శాఖలో 24, సర్వే ల్యాండ్ రికార్డులో 09, పంచాయతీరాజ్‌శాఖలో 09, డిఆర్డిఓలో (గ్రామీణ అభివృద్ధి): 07, మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలలో 09, ఇతర శాఖల్లో 10 దరఖాస్తుల అందాయన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి.. సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-ఝరాసంగం



పుట్టిన ఊరు రుణం తీర్చుకుని.. ప్రజా ఆమోదం మేరకే అభివృద్ధి పనులను చేపటడుతున్నట్టు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పష్టం చేశారు. ఝరాసంగంలో తాను మంజూరు చేసిన రూ.20 లక్షలతో కొనసాగుతున్న షాదీఖానా నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఝరాసంగం ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని.. వారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆశించారు. అందరికీ అందుబాటులో ఉండి పనులు చేస్తున్నానని తన సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఝరాసంగానికి ఇరువైపులా రోడ్డు వెడల్పు చేయడంతో పాటు డివైడర్ నిర్మించడానికి గతంలో ఐదు కోట్లు మంజూరు కాగా అదనంగా మరో కోటి రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించినట్టు గుర్తు చేశారు. రోడ్డు వెడల్పు, డివైడర్ పనులు చేపడితే ఝరాసంగం రూపురేఖలు మారుతాయన్నారు. అయితే ఝరాసంగం ప్రజల ఆమోదం ఉంటే తప్పా.. ఈ పనులు చేయబోమన్నారు. షాదీఖానా నిర్మాణానికి నిధుల కొరత ఏర్పడితే పనులు పూర్తి కావడానికి తనకు విడుదల జరిగే సీడీపీ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఝరాసంగంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి అంచలంచెలుగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేలను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు వెంకటేశం, మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, నాయకులు ఏజాజ్ బాబా, ఖలీల్, బషీర్ మియా, జహీర్ సాబ్, బాబు మియా,వెంకట్ రెడ్డి, నవాజ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కిషన్, భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిలాదాకల భూములు గిరిజనులకే దక్కాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు వెలిమెల తాండ గిరిజనుల బైఠాయింపు

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వెలిమెలతాండాలో గల బిలాదాకల భూములు ఎన్నో ఏండ్లుగా తాము సాగు చేసుకుంటున్నామని.. ఆ భూములు తమకే దక్కాలని గిరిజనులు సోమవారం రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా గిరిజనుల పరిరక్షణ నాయకుడు వెలిమెల మాజీ సర్పంచ్ మైపాల్ గౌడ్ మాట్లాడుతూ.. వెలిమల కొండకల్ ప్రాంతాలకు చెందిన గిరిజనులు గత 80ఏండ్ల నుంచి భూములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వెలిమెలలోని సర్వే నంబర్ 434 పరిసర భూముల్లో సుమారు 40 మంది గిరిజనలు రెండు ఎకరాల చొప్పున సాగు చేసుకునేందుకు 1994లో ధర్మాసనం ఆర్డర్ ఇచ్చిందన్నారు. అప్పటినుండి గిరిజనులు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ భూములను తమకు చట్టపరం చేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించలేదన్నారు. ఎన్నో ఏండ్లుగా కబ్జాలో ఉన్న తమ భూముల్లో ప్రస్తుతం అధికారులు బడా బాబులకు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి మండల అధికారుల వరకు ఉన్నత వర్గాలకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో గల భూముల వివరాలు తమకు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చినట్టు చెప్పారు. వెంటనే తమకు ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు సమాచార చట్టం ప్రకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని లేనియెడల ఎంత దూరమైనా వెళ్లి భూములు దక్కించేందుకు కృషి చేస్తామన్నారు. బడాబాబులు వ్యాపారవేత్తలు అయిన విక్రమ్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి సంస్థలకు అధికారులు వత్తాసు పలుకుతూ రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఎండిఏ పరిధిలో గల భూములు ఇతరులకు కేటాయించేందుకు వీలు లేనప్పటికీ పెద్దల అండదండలతో అధికారుల సహకారంతో బిలాదాకల భూములకు కొత్త సర్వే నెంబర్లను సృష్టించి అక్రమంగా కట్టబెడుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో సుమారు 25 ఎకరాలకు కొత్త సర్వే నెంబర్లను సృష్టించి అధికారులు భూములను బడా బాబులకు రిజిస్ట్రేషన్ చేశారని మార్కెట్లో చర్చించుకుంటున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఆరు గంటల వరకు గిరిజనులు పెద్ద సంఖ్యలో తహసిల్దార్ ముందు బైఠాయించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ గౌడ్, అన్యా నాయక్, గోపాల్ నాయక్, మున్ని, అంజమ్మ, శ్రీనివాస్ మరియు గిరిజనులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేవి నిరాధార ఆరోపణలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో అభివృద్ధి జరగలే దని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఇటీవలే ప్రెస్‌మీట్ పెట్టి 'మున్సిపల్ పట్టణంలో అభివృద్ధి జరగలేదని, పదినెలల కాలంలో అభివృద్ధి చేయడం లేదని, అవినీతి ఉందని.. ఎమ్మెల్యే సంజీవరెడ్డి టెండర్లు రానీయలేదు' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2018 నుండి ఇప్పటివరకు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశామో.. వాటి మీద ప్రజల సమక్షంలో రాజీవ్ చౌక్ వద్ద ఆధారాలతో సహా తీసుకొచ్చి ప్రజలకు వివరిద్దామని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే టెండర్లను రానీయకుండా.. రద్దు చేశారని అనే ఆరోపణలను నిరూపించాలన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడే వెంచర్లకు అనుకూలంగా రూ.40 లక్షలతో రోడ్లు వేశారని దుయ్యబట్టారు. ప్రజలు ఉండేదగ్గర రోడ్లు వేయలేదని ఆరోపించారు. పట్టణ ప్రజల దగ్గర రుసుము వసూలు చేస్తున్నారని, ఈపాస్ ద్వారా నే మనకెంత ట్యాక్స్ పడుతుందో అదే రుసుము ఆన్లైన్ ద్వారా ట్యాక్స్ వసూలు చేస్తున్నామన్నారు. కానీ ఎవరి దగ్గర నైనా వసూలు చేస్తే నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాహిర్ హలీ, కౌన్సిలర్లు నర్సింలు, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ- కల్హేర్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమై న కల్హేర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. కల్హేర్ మండల పరిధిలో పంచాయతీ కార్మికులు రెండు నుంచి ఆరు నెలలెగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో డబ్బులున్నా నెలనెలా చెల్లించడం లేదన్నారు. దాంతో కార్మికులు బయట అప్పు తెచ్చి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది కార్మికులు నెల జీతంపై ఆధారపడి కుటుంబం పోషించుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం జీపి కార్మికుల పొట్ట కొట్టకుండా నెలనెలకు జీతాలు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్వేలు, ఇతర పనులు ప్రతి అధికారి జీపి కార్మికులకే అటాచ్మెంట్ చేసి పనులు చేపిస్తున్నారన్నారు. కుల గణన సర్వేలో సర్వే పూర్తి కావడానికి కూడా కృషి చేశారన్నారు. అయినప్పటికీ వారికి నయా పైసా కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పెండింగ్ లేకుండా వేతనాలు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా రూ18000 పెంచాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు సాయిలు, ఎల్లయ్య, దశరథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-మనూర్



ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను నాగలిగిద్దా ఎంపీడీఓ మహేష్ రావు సోమవారం పరిశీలించారు. మండలంలోని వల్లూర్, గూడూరు, పూసల్పాడ్ తదితర గ్రామాలను సందర్శించి తొందరగా సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుని ఉన్న వారందరికీ వారి ఇంటి వద్ద ఫోటో తీసుకోవాలని.. కాబట్టి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహారెడ్డి,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు



నవతెలంగాణ-జోగిపేట

వరి కోతలు పూర్తయ్యాక రైతులు కొయ్యలను తగలబెడు తున్నారని.. వరి కొయ్యలను కాల్చడంతో వాయు కాలుష్యం వల్ల భూమిలోని రకరకాల పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి భూసారం తగ్గుతుందని అందోల్ మండల వ్యవ సాయ అధికారి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని మాసానిపల్లి, డాకూర్ ఆయా గ్రామాల్లో పంటలు పూర్తయిన భూములను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేంద్రియ కర్బన శాతం కూడా తగ్గిపో తుందని వరి కొయ్యలను నేలలో కలియ దున్నటం వలన సేంద్రియ కర్బన శాతం, పోషకాలు సూక్ష్మజీవుల లభ్యత పెరిగి భూసారం కాపాడుకోవచ్చున్నారు. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫెట్, 10 నుంచి 15 కిలోల యూరియా వరి కొయ్యల అవశేషాలపై చల్లాలని నీటి తడి ద్వారా బాగా కుళ్లి భూమిలో కలిసిపోతాయన్నారు. వరి నారును చలి నుంచి కాపాడుకోవడానికి ఉదయం పెట్టిన నీటిని సాయంత్రం తీసివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో పడకేసిన పారిశుధ్యం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని రత్నాపూర్‌లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడా చూసిన చెత్తా చెదారంతో వీధులన్ని కంపు కొడుతున్నాయి.కాగా కర్ణాటక సరిహద్దు గ్రామ పంచా యతీలపై అధికారులు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని మండిపడుతున్నారు. లక్షలు వెచ్చించి డంపింగ్‌యార్డ్, క్రీడాప్రాంగణాలు నిర్మించినా.. పిచ్చి మొక్కలతో అడివిని తలపిస్తున్న దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పంది ంచి రత్నాపూర్‌లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.



ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మల్లేష్‌ను వివరణ కోరగా.. పంచాయతీల్లో నిధుల కొరతతో సమస్యలు వెంటాడు తున్నాయన్నారు. నిధుల లేమితో మూడు నెలల నుంచి పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించలేదన్నారు.

అధికారుల్లేక వెలవెలబోయిన ప్రజావాణి

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పలు శాఖల అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆర్అండ్‌బి, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, ఎంఈఓ, ఆర్టీసీ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 11 గంటలైనా పూర్తిస్థాయిలో అధికారులు రాకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రజావాణికి హాజరు కాని పలువురు అధికారులపై చర్యల నిమిత్తం కలెక్టర్‌కు నివేదిక పంపినట్టు తహసీల్దార్ భూపాల్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు సురక్షితం



నవతెలంగాణ-చేర్యాల

ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఎంతో సురక్షితమని ఆర్టీసీ వీబీఓ జయేందర్ రెడ్డి, చేర్యాల పట్టణ ఐదో వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని మనోచేతన వికలాంగుల కేంద్రంలో సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ సౌజన్యంతో వికలాంగులకు ఉచిత బస్ పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత పాసులు, వికలాంగులకు రాయితీపై బస్సు పాసులను తమ ప్రభుత్వం అందిస్తూ ప్రయాణికులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రజలు ప్రయివేట్ వాహనాల్లో వెళ్లకుండా, వివాహాలకు, శుభకార్యాలకు, శబరిమలకు అద్దె బస్సులు బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డీసీసీ కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తడక లింగం తోపాటు మనో చేతన పర్యవేక్షకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 25 నుంచి 28 వరకు జరగబోవు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ కోరారు. సోమవారం దుబ్బాక పట్టణంలో సీపీఐ(ఎం) నాయకులు విరాళాలు సేకరించారు. వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) మహాసభల జయప్రదం కోసం వ్యాపారస్తులు, దాతలు, ప్రజలు సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) దుబ్బాక మున్సిపల్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, సాజిద్,లక్ష్మీ నర్సయ్య, ప్రశాంత్, మహేష్ పలువురున్నారు.

డబుల్ బెడ్ రూమ్ అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

కేసీఆర్ నగర్లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కొంతమంది ఇతరులకు అమ్ముకున్నారని, ఇతరులు ఉంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ ఈఐ జిల్లా నాయకులు జి అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కలెక్టరే ట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్‌లో చాలామంది పట్టాలు అమ్ముకున్నారని, పట్టాలి ఇచ్చిన వాళ్ళు కాకుండా వేరే వాళ్ళు ఉంటున్నారని అన్నారు. వారి పైన చర్య తీసుకొని, నిరుపేదలైన వారికి ఇండ్లను ఇవ్వాలని కోరారు.

ఆనందం..వివాదాస్పదమవ్వద్దు

- యువతకు బిగుళ్ల మోహన్ సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

నూతన సంవత్సర వేడుకలు ఆనందం.. వివాదాస్పదమవ్వద్దని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుళ్ల మోహన్ యువతకు సోమవారం సూచించారు. యువత నూతన సంవత్సర వేడుకలను ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆనందోత్సహాలతో చేసుకోవాలని మోహన్ సూచించారు.

అటవీశాఖ నర్సరీలో ట్యాంకర్లు మాయం..

- అధికారుల నిర్లక్ష్యంతోనే ట్యాంకర్లు మాయం
- నర్సరీలలో అధికారుల పర్యవేక్షణ కరువు





ట్యాంకర్లు మాయం.. అధికారుల నిర్లక్ష్యమా..? తెలిసే చేశారా..?

నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ శివారులో అర్బన్ పార్క్‌ను అభివృద్ధి చేసింది. అయితే ప్రస్తుతం నర్సరీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆ అర్బన్ పార్కును పట్టించుకునే నాథుడే లేడు. అటవీ అధికారులు ఏ మాత్రం వాటిని పర్యవేక్షణ చేయడం లేదు. ఫలితంగా నర్సరీలో ట్యాంకర్లు కూడా మాయమయ్యే పరిస్థితి దాపురించింది.

సిద్దిపేట పట్టణ శివారులోని అర్బన్ పార్కులో అటవీ శాఖ నర్సరీలో ట్యాంకర్లు మాయమైన సంఘటన కలకలం సృష్టిస్తుంది. సిద్దిపేట అర్బన్ పార్కులో అటవీశాఖ నర్సరీలో ట్యాంకర్లు మాయం కావడంతో ఇది ఎవరి పని అని అధికారులు ఆరా తీస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా లేక అటవీశాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బందే ట్యాంకర్లు మాయం కావడానికి కారణమా అని తెలియాల్సి ఉంది.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులు..?

నర్సరీలో మొక్కలు పెంచేందుకు ఉపయోగించే ఐరన్ ట్యాంకర్లు మాయం వెనుక ఎవరి హస్తము ఉంది. అసలు అవి అధికారుల కను సన్నల్లోనే విక్రయించారా, లేక సిబ్బంది ఎవరైనా చేతివాటం ప్రదర్శించి ట్యాంకర్లను విక్రయించారా అన్న కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ట్యాంకర్లు మాయమైనట్టు అనుమానం కలుగుతుంది. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగుల రిజర్వేషన్ కొరకు నిరవధిక సమ్మెలో భాగంగా 21వ రోజు సమ్మె కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారన్నారు.ఏడాది పూర్తయినా కూడా మా సమస్యలను పరిష్కరించలేదు, ఇచ్చిన హామీని వెంటనే పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. పరిష్కరించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులు సురేందర్, కృష్ణవేణి, కోశాధికారి సోప్పరి కరుణాకర్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి జిల్లా సభ్యులు శేఖర్ గారు,కనకరాజు పాల్గొన్నారు.

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎన్నికైన విద్యార్థులు



నవతెలంగాణ-మర్కుక్

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయస్థాయికి ఎన్నికైన దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అశ్వంత్ , కార్తీక్ చారి , గైడ్ టీచర్ చిన్న బ్రహ్మయ్యను సోమవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి , జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఎన్నికైన విద్యార్థులను మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జరిగే సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొంటారని వారు తెలిపారు .

ఎర్రవల్లిలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని మర్కుక్ తహసీల్దారు ఆరిఫా అన్నారు. సోమవారం మండల పరిధిలో ఎర్రవల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా కలసి మెలసి ఉండలన్నారు. గ్రామంలో బాల్య వివాహాలు, బడిఈడు పిల్లలను వెట్టి చాకిరి చేయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను సరంక్షించాల్సిన బాధ్యత వారసులపై ఉందన్నారు. భ్రుణహత్యలు చేస్తే కటకటాల పాలు కాయమన్నారు. గ్రామంలో అందరూ స్నేహపూర్వకంగా మెలగలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రవీందర్, ఆర్ఐ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి, గ్రామస్థులు, యువకులు, తదితరులున్నారు.

రచయితల మహాసభల్లో 'వెలుగులు' పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట

విజయవాడలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి రూపొందించిన మువ్వలు అనే ఆధునిక ఛందస్సులో రచించిన వెలుగులు అనే త్రిశతి పద్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బుద్ద ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నలు వెలుగులు పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. అనంతరం ఆయనను అతిథులుసన్మానించారు

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


- అందరికీ అందుబాటులో బ్యాంకు సేవలు
- నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన బ్యాంకు బ్రాంచ్ మేనేజర్



నవతెలంగాణ-జగదేవపూర్

బ్యాంకు ఏర్పడిన అతి కొద్ది కాలంలోనే ఖాతాదారుల ప్రజల అభిమానాన్ని చురగొని 8 వేల ఖాతాదారులతో నడుస్తూ రైతులకు అనుకున్న సమయానికి రుణాలు అందజేస్తూ అందరికీ అందుబాటులో బ్యాంకు సేవలు ఉంటున్నాయని బ్యాంకు మేనేజర్ నాగభూషణం అన్నారు. సోమవారం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 లో ఏర్పడిన బ్యాంకు అతికొద్ది కాలంలోనే రూ.12.6 కోట్ల డిపాజిట్లు, రూ.57 కోట్ల రుణాలు, రూ.15 కోట్ల బంగారంపై రుణాలు అందివ్వడం జరిగిందన్నారు. మండలంలో 175 మహిళా సంఘాలతో కూడా బ్యాంకు ఖాతాలు తెరిపించి వారికి కూడా సేవలందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ ఎండి సమ్మర్, క్యాషియర్ యూసఫ్, రమ్య, శివాని, భాను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నర్సింలు, జానకి రాములు పాల్గొన్నారు

సీఎం కప్ రాష్ట్ర యోగ పోటీలకు జిల్లా జట్టు



నవతెలంగాణ-సిద్ధిపేట

హైదరాబాదులోఈనెల 31 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సోమవారం తరలి వెళ్ళింది. రాష్ట్ర యోగ పోటీల్లో తెలంగాణ జిల్లాల యోగా క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీల్లో పాల్గొంటారు. సబ్ జూనియర్, సీనియర్ విభాగంలో ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్ట్ యోగాసన, రిథమిక యోగాసన పోటీలు జరగనున్నాయి. సిద్దిపేట జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఫిజికల్ డైరెక్టర్లు కవిత , రాధిక, ప్రవీణ్ లు వ్యవహరించరన్నారు. జిల్లా జట్టుకు సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, యోగా శిక్షకులు తోట సంధ్య, పల్లె సురేష్ లు వీడ్కోలు పలికారు. .

రైతులకు ఉచితంగా ఎరువులు



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని కుందన్వానిపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో సోమవారం రైతులకు ఉచితంగా ఎరువులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ఐబి సాయిల్ ప్రయివేట్ కంపెనీ, అలాగే కృషి కల్ప సహకారంతో రైతులకు సుడోమోనాస్, ట్రైకోడెర్మా, జీవ శిలీంధ్ర నాశులను అందించామన్నారు. దీనివల్ల వేర్లు, ఆకుల పైన వచ్చే తెగుళ్ల తొలగిపోయి మొక్కలు ఏపుగా పెరుగుతాయన్నారు. ఎన్జీవో తరపున స్వామిరెడ్డి రమేష్ రెడ్డి, కర్ణాకర్, గణేష్, బాలరాజు, వెంకటేష్, తదితర, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు

నవతెలంగాణ-తొగుట

రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం మండల రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగముగా మండలంలో సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరం ఉన్న రైతులు వారి పట్టా దారు పాసు బుక్కు, ఆధార్ కార్డు తీసుకొని వ్యవ సాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని సూచించారు. ఐదు కేజీల బస్తా పై ధర రూ. 1375 సబ్సిడీ రూ. 500 పోను రైతు చెల్లించవలసిన మొత్తం రూ. 875 చెల్లించి విత్తనాలు తీసుకోగల రని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దర్శనం రమేష్, బోయిని మల్లేశం మాట్లాడుతూ 1970 డిసెంబర్‌లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటా లను కొనసాగిస్తూ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రయివేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్క రించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, నాయకులు తాడూరి విక్రం, గొర్రె మధు, మహేష్, అనిల్, ప్రశాంత్, రవీందర్, అఖిల్, సంజు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేట : విద్యార్థి ఉద్యమాల రథసారథి, పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు సోమవారం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ, పోరాటాలను కొనసాగిస్తూ, ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. ప్రయివేట్, కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్, సిద్దిపేట డివిజన్ అధ్యక్షుడు సత్యాల సంతోష్, సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను, పట్టణ నాయకులు నవదీప్, ప్రవీణ్, సాయి, తేజ, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్

పీఆర్టీయూ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వెంకట రాములు , జిల్లా అధ్యక్షులు ఆధారసు పల్లి శశిధర్ శర్మతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల శాఖ అధ్యక్షులు రేబల్లి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, మండలంలోని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికి ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుచిరెడ్డి , అసోసియేట్ అధ్యక్షులు నర్సింహులు , షాబుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాది రెడ్డి, గణేష్, జిల్లా కార్యదర్శి అడెల్లి బాల కిషన్, మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీను, సీనియర్ కార్యకర్తలు తదితరులున్నారు.

గజ్వేల్: పీఆర్టీయూ గజ్వేల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.సత్యనారాయణ రెడ్డి, తిగుళ్ల లింగం గౌడ్ ఆధ్వర్యంలో 2025వ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వై. కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శశిధర శర్మ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, బసవరాజు, భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల అనేక సమస్యలను సాధించిందని, త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీని ఇప్పించడం, సీపీఎస్‌ను రద్దు పరచడంలో ముఖ్యపాత్ర వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలంలోని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మహిళల నైతిక అభివృద్ధే దేశాభివృద్ధి

- క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

మహిళల నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధని, బాలికల చదువుతోనే సమాజ మార్పుకు నాంది, బాలికలు సామాజిక రుక్మాత్తులపై అవగాహన కలిగి ఉండాలని క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింలు, బాలల పరిరక్షణ అధికారి బూరుగుపల్లి రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బాలల పరిరక్షణ, హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు, మహిళలపై జరిగే అరాచకాలు, అత్యాచారాలను నివారణ కోసం ప్రజలందరూ చైతన్యవంతం కావాలన్నారు. మొబైల్ వలన అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, చట్ట వ్యతిరేకంగా పిల్లల అమ్మకం కొనడం , బాల్యవివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, జీవినియల్ జస్టిస్ యాక్ట్, పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. బాల కార్మికుల నిర్మూలన, బాల్యవివాహాలు జరిగితే కలిగే పరిణామాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి ఎస్ఓ శ్రీలత, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు కనక స్వామి, కొంగర శ్రీనివాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి
- 55 ఏండ్లు నిండిన వారికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

హమాలీ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 55 ఏండ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హమాలీ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తారని దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఇప్పటికైనా మేల్కొని రాష్ట్ర ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేయాలని దాని ద్వారా సెస్సు డబ్బులతోటి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోయిన రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, సాధారణ మరణంకు రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. హమాలీ కార్మికులకి ఐకేపీ సెంటర్ తాడుమామలు, బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య, నాయకులు వెంకటాచారి, మల్లం రమేష్, మల్ల మొగిలి, చొప్పరి కనకయ్య, చొప్పరి మల్లయ్య, తీవుల కనకయ్య, సంపత్, నీరటి కృష్ణ,ఎల్లయ్య, బిక్షపతి , రాజయ్య, బాలరాజు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి పేరుతో ప్రధానోపాధ్యాయునిపై దాడి చేయడం ఆటవిక చర్య





నవతెలంగాణ-చేర్యాల

భక్తి పేరుతో ప్రధానోపాధ్యాయునిపై దాడి చేయడం ఆటవిక చర్య అని కేవీపీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ అన్నారు. దాడిని ఖండిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని పాఠశాలలో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిని మాలలో ఉన్న విద్యార్థిని తాకాడని భక్తి పేరుతో కాళ్లు మొక్కించడం దుర్మార్గమని, వెంటనే అధికారులు స్పందించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాలయాలలోకి కుల,మత భావాలు ప్రవేశించకుండా అందరూ సమానమనే భావజాలాన్ని ప్రోత్సహించి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆ పాఠశాలను సందర్శించి ఈ దుశ్చర్యకు పాల్పడినటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కోనేరు ప్రవీణ్, తాడూరి విక్రమ్, గొర్రె మధు పాల్గొన్నారు.

కొండపాక : ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రబాను డిమాండ్ చేశారు. కొండపాక మండలం దుద్దెడలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాములు పాఠాలు బోధిస్తున్న సందర్భంలో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాలు తాకిందనే సాకుతో అయ్యప్ప స్వాములు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.

మిరుదొడ్డి : దళిత ప్రధానోపాధ్యాయుడిని అవమానపర్చిన నిందితులపై చర్యలు తీసుకొవాలని మహెశ్వరం ఏసీపీని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ఆదేశం అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ నేత పి.శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దళితుడైన రాములుపై దాడి చేసి కాళ్ళు మొక్కించుకొని అవమానపరిచిన నిందితులన పై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య మహెశ్వరం ఏసీపీని ఆదేశించారు. ఫోన్‌లో వెంకటయ్య ఏసీపీతో మాట్లాడి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించగా నిందితుల పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశామని త్వరగతిన విచారణ పూర్తి చేసి అరెస్టు చేస్తామని ఏసీపీ చెప్పారు. అంతే కాకుండా ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలన్నారు.

సోలార్ ప్లాంట్ ఉద్యోగులకు కనీస వేతనాలు అందించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేటలో గల "క్లీన్ సోలార్ పవర్ చిత్రదుర్గ ప్రయివేట్ లిమిటెడ్ (హెచ్. ఎఫ్.ఈ.ఎల్)"లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు ఉద్యోగులకు కనీస వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ డిమాండ్ చేశారు.సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ లచే ఉద్యోగానికి సంబంధం లేని పనులను చేయిస్తూ యాజమాన్యం వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు అమలు చేయాలని, పీఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా వంటి సౌకర్యాలను కల్పించేలా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిద్దిపేటలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (ఏసీఎల్) శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడేళ్లుగా ఈ సోలార్ పవర్ ప్లాంట్‌లో సెక్యూరిటీ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి సరస్వతి సేఫ్ హాండ్స్ ఏజెన్సీ ద్వారా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ ఏడాది జూలై 31న వీరి అగ్రిమెంట్ ముగిసిందని, నేటికీ కొత్త అగ్రిమెంట్ చేయకుండా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదు నెలల కాలంలో పలు దఫాలుగా ఏజెన్సీ దృష్టికి వేతనాలు, ఇతర సమస్యల పరిష్కార కోసం తీసుకెళ్లిన కూడా వారు స్పందించడం లేదని మండిపడ్డారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు హెచ్ఎఫ్ఈఎల్ సోలార్ ప్లాంట్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కార్మిక చట్టాల ప్రకారం రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సోలార్ సెక్యూరిటీ గార్డు ఉద్యోగులు ప్రశాంత్,మహేష్,బాబు ఉన్నారు.

సమాజంలో గురువుల స్థానం గొప్పది

- ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

సమాజంలో గురువుల స్థానం గొప్పదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి అన్నారు. సోమ వారం నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వ్యాసభట్టు దయానంద రాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం మాదాసు రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూర రఘోత్తమ రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తరగని ఆస్తి తమ విద్యార్థులే అని చెప్పారు. దయానంద రాజు తన ఉద్యోగ జీవితంలో అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్లు సరోజిని, రాణి, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

నారుమడులకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-రాయపోల్

చలి తీవ్రత నుంచి నారుమడులను రక్షించుకునే జాగ్రత్తలు రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి, అనాజీపూర్ గ్రామల్లో వరి నారు మడులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నారుమడులు చలి తీవ్రత వలన ఎరుపుగా మారటం, ఎదుగుదల సరిగ్గా లేకపోవటం వంటివి కనిపించే అవకాశం ఉంది. కావున రైతులు వరి నారును చలి నుంచి కాపాడుకోవడానికి రాత్రి పూట నీళ్లు తీసి ఉదయం వేడి నీరు పెట్టటం ద్వారా నారు మడిని చలి నుంచి కాపాడుకోవచ్చు. అదే విధంగా రోజు ఉదయం నారు పై భాగాన తాడుతో గానీ కర్రతో గాని కదపటం ద్వారా మంచును తొలగించటం ద్వారా నారు ఎరుపు అవ్వటం తగ్గుతుంది. అదేవిధంగా పాలిథిన్ కవర్ ను నాలుగు కర్రల సయహంతో నారును కప్పి ఉంచటం ద్వారా చలి తీవ్రత నుంచి నారు మడిని కాపాడుకోవచ్చున్నారు. చలి వలన నారు ఎరుపు అవ్వటం ,ఎదుగుదల సరిగ్గా లేకపోవటం జరుగుతుంది. దీని నివారణ కోసం 19.19.19 ను 5 గ్రాములు లీటరు నీటిలో చెలమిన్ జింక్ సల్ఫేట్ ను 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం పొందవచ్చు. కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు నివారణ కోసం నాటు వేసే వారం ముందు ఒక ఎకర నారుమడికి ఒక కేజీ 3 జి గుళికలు, 20-30 గ్రాముల కార్బెండేజిం కలిపి పలుచగా నీరువున్న నారు మడిలో చల్లి రెండు రోజులు నీరు తీయటం పెట్టడం గానీ చెయ్యవద్దు. దీని ద్వారా నాటు వేసిన 20-30 రోజుల వరకు చీడ పీడలను నివారించవచ్చు ఇలాంటి సస్యరక్షణ చర్యలు చేపడితే నారుమడులను రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-కోహెడ మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీ సమీపంలో అసంపూర్తిగా ఉన్న పద్మశాలి సేవా సంఘం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని సోమవారం మండల అధ్యక్షుడు గోవిందు సురేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ భవనం స్లాబ్ లెవెల్ వరకు పూర్తయిందని, పూర్తి నిర్మాణానికి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు సురేష్, కొండబత్తిని రాజలింగం, నరాల శ్రీకాంత్, కొండ ప్రశాంత్, వడ్డేపల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఎస్సీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-మిరుదొడ్డి : 2025-26 విద్యా ఏడాది 5వ తరగతితో పాటు 6 నుంచి 9 వరకు తరగతుల్లో ఖాళీ సీట్లకు ప్రవేశాల కోసం అర్హత పరీక్షను నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అల్వాల గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ రఘునందన్రావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా ఏడాదిలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు గడువు ఉందన్నారు. అప్లికేషన్ ఫీ రూ.100లు చెల్లించి సంబంధిత వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి 2025 ఫిబ్రవరి 23న పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి అంతర్జాలం ద్వారా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు వివరించారు.

హాస్పిటల్ యజమాన్యాలు, వైద్య అధికారులతో సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని ఐఎంఏ ప్రయివేట్ హాస్పటల్ యాజమాన్యాలు, వైద్యాధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్విన్ కుమార్ సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రయివేట్ ఆస్పత్రిలో, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రతి హాస్పిటల్లో సేవలకు సంబంధించిన సూచిక బోర్డులను తప్పకుండా ప్రదర్శించాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ , పీసీ- పీఎన్‌డీటీ సేవలు అందించాలని, యాజమాన్యాలు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేదా రెన్యువల్స్ చేసుకోవాలన్న జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ప్రతి నెల హాస్పిటల్‌లో నిర్వహించిన వివిధ ఆరోగ్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని హెచ్ఐఎంఎస్, హెచ్ఐఎంఎస్ పోర్టల్ (ఆన్లైన్) ప్రతి నెల రెండో తారీకు లోపల సమర్పించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ మిషన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ గడువు మూడు నెలల ముందు జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితర అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు పోషణ్ ట్రాక్టర్లులో ఫేసు అథెంటికేషన్ పైన ట్రైనింగ్ ఇచ్చినట్లు సీడీపిఓ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలల నుంచి మూడు ఏండ్ల పిల్లలకు టీహెచ్ఆర్ ఇచ్చే పిల్లలకు ఫోటో తీసి ఆప్‌లో అప్లోడ్ చేయాలి. వచ్చే నెల జనవరి నుంచి బాలమృతం గుడ్లు ఇచ్చే ప్రతి బిడ్డని ఫోటో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉందని అందుకోసమే అంగన్వాడీ టీచర్లకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నెట్ బాల్ పోటీల్లో రాయపోల్ రెండో స్థానం



నవతెలంగాణ-రాయపోల్

సీఎం కప్ జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో రాయపోల్ మండల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినందుకు క్రీడాకారులను, పీడీ గోవర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినంది స్తున్నట్లు రాయపోల్ మండల ఎంపీడీవో బాలయ్య, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడు భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదుగుతారని, రాబోయే రోజులలో జరిగే క్రీడా పోటీలలో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పిడి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామంలో ఎస్సీ కాలనికి చెందిన నాగిళ్ళ రాజయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయాన్నీ కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి రూ.10 వేలు పంపించారు. ఈ ఆర్థిక సాయంను నంగునూరు మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్ మృతుని కుటుంబానికి అందించారు. కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు దేవులపల్లి యాదగిరి, రామచంద్రం, దేవులపల్లి హరిబాబు, నరేశ్, ఐలయ్య, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవులపల్లి చింటూ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిశ్యాం, తదితరులు పాల్గొన్నారు.

పోచంరెడ్డికి అంతిమ విడుకోలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డిలకు ఆదివారం రాత్రి పితృవియోగం జరిగింది. సోమవారం ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాలు అర్పించి అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఏసీఎస్ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు యెంబరి రామచంద్రం యాదవ్,సింగం సత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ,మర్కుక్ మాజీ సర్పంచులు అచ్చంగారి భాస్కర్ ,కర్రోల్ల నర్సింలు,గడ్డం ప్రసాద్, పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, తదితరులున్నారు

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన భోయిల పాండు, ఒగ్గు స్వామిలు కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా హాస్పటల్ చేరగా హస్పటల్లో అధికంగా డబ్బులు ఖర్చు కాగా బాధితులు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయ నిధి నుంచి భోయిల పాండు కు రూ.34 వేలు ఒగ్గు స్వామి కి రూ.24 వేలు చెక్కులు మంజూరు అయ్యాయి. కాగా చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ చైర్మెన్ నరేందర్ రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కనక లక్ష్మి చంద్రం, నాయకులు బిక్షపతి రెడ్డి, కిష్టయ్యనర్సింలు, సంతోష్ రెడ్డి,రాజీ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


బాల బ్రహ్మమును సత్కరించిన విశ్వబ్రాహ్మణులు



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని తిమారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాల బ్రహ్మం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత్య సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కుకూనూరుపల్లి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో సోమవారం సంఘ సభ్యులు బాలబ్రహ్మమును ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యదర్శిగా రావడం ఎంతో సంతోషంగా ఉన్నది అని పలువురు పేర్కొన్నారు, రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహ చారి, మండల అధ్యక్షుడు సుదర్శన చారి, నరసింహ చారి, లక్ష్మణాచారి ,ఆంజనేయులు చారి, సంతోష్ చారి, శ్రీనివాస్ చారి, వెంకటేశం చారి రామదాసుచారి రాజుచారి , శ్రీనివాస్ చారి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బావిలో పడి రైతు మృతి



నవతెలంగాణ-దుబ్బాక

పొలం పనులు చేస్తున్న క్రమంలో ఓ రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో ఆదివారం జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన అలుమాల లింగం (48) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈనెల 29న ఉదయం పొలంలో ఒడ్డు చెక్కుతానని చెప్పి ఇంట్లోంచి బయటికి వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకుండా పోయింది. సోమవారం ఉదయం పొలం వద్దనున్న బావిలో చూడగా లింగం శవమై తేలుతూ కనిపించడంతో చుట్టుపక్కల వారి సాయంతో వెలికితీయడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాజీ సర్పంచ్ వర్థంతి

-సుమారు 20 మంది యువత రక్తదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని చీలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శానగొండ భాస్కరా చారి వర్థంతి దినోత్సవం సోమవారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. మాజీ సర్పంచ్ వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన నిర్వహించారు. గ్రామస్తులు హాజరయ్యారు.

నూతన జంటను ఆశీర్వదించిన కేంద్రమంత్రి

నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 26న వివాహం చేసుకున్న బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్-వర్ష జంటను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీర్వదించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డితో కలిసి బండి సంజయ్ కుమార్ సోమవారం సిద్దిపేటలోని భారత్ నగర్ ఉన్న నీలం దినేష్ ఇంటికి చేరుకొని, నూతన జంటను ఆశీర్వదించారు. సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో బీజేపీ నాయకులు విద్యాసాగర్, విబిషన్ రెడ్డి, ఉపేందర్ రావు, గోనె మార్కండేయులు, కోడూరి నరేష్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు







నవతెలంగాణ-నంగునూరు

పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగడానికి దోహదం చేస్తాయని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కాలంతో పోటీపడి చదివినప్పుడు ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలరు అని చెప్పారు. పోటీ పరీక్షల్లో జరిగే పొరపాట్లు సరిదిద్దుకుంటూ తమ చదువును మరింత మెరుగు పర్చుకోవాలి అని సూచించారు. ఈ ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగములో తెలుగులో జేడ్పీహెచ్ఎస్ నర్మెటకు చెందిన పి.జస్వంత్, ఎన్. నాగబాబు, జి. శేఖర్ లు మొదటి మూడు స్థానాలు పొందారు. ఆంగ్లంలో పి.శ్రీజ (జడ్పీహెచ్ఎస్ నర్మెట), విజ్ఞాన్ రెడ్డి (జడ్పీహెచ్ఎస్ నంగునూరు), అజయ్ కుమార్ (జడ్పీహెచ్ఎస్ అంక్షాపూర్) మొదటి మూడు స్థానాలు సాధించారు. ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విభాగంలో అక్కెనపల్లి ఆదర్శం పాఠశాలకు చెందిన ఎం.డి ఆర్షత్, టి అరుణ్, జీల రక్షిత మొదటి స్థానాలు పొంది జిల్లా స్థాయి ప్రతిభాపరీక్షకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు డబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ధీకొండ గోవర్ధన్, కొత్తపల్లి రవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: విద్యార్థుల్లో ప్రతిభ పాఠవాల్ని వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో దోహదం చేస్తాయని, విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యతను పెంపొందించేందుకు సాంఘీక శాస్త్రం దిశానిర్దేశం చేస్తుందని ఎంఈఓ జే.ప్రభుదాస్ స్పష్టం చేశారు. సోమవారందుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్' పరీక్షలకు ముఖ్యఅతిథిగా ఎంఈఓ జే.ప్రభుదాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సోషల్ స్టడీస్ ఫోరం బాధ్యులు శ్రీకాంత్, నాగరాజు, సోషల్ టీచర్లు నరేష్, యాదబాబు, రాజేశం, విఠల్, పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో.. అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన 'మండల వ్యాప్త సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్' లో రామేశ్వరంపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థినీలు మల్యాల రేవతి - ప్రథమ, పల్లె ఏంజెల్- ద్వితీయ బహుమతులను గెలుచుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు నీలం శ్రీనివాస్ తెలిపారు. రెండు బహుమతులు తమ పాఠశాలకు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ టీచర్ ఇస్మాయిల్‌ను, విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాస్ అభినందించారు.

అక్కన్నపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్టులో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ఎంఈఓ రంగనాయక్, ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్టులో బైరి భానుశ్రీ(గౌరవెల్లి పాఠశాల) మొదటి స్థానం, మానస(కట్కూరు పాఠశాల) ద్వితీయ స్థానం, నందిని(అంతకపేట పాఠశాల) తృతీయ స్థానంలో నిలిచారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకట నరసయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ సంధ్యారాణి, రాజుపాల్ రెడ్డి, కృష్ణవేణి, శంకర్ నాయక్, రవీందర్ నాగరాజు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

మిరుదొడ్డి: మిరుదొడ్డి జడ్పీహెచ్ఎస్ మండల కేంద్రంలో సాంఘిక శాస్త్ర మండల ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల పాల్గొన్నారు. ఇందులో వివిధ గ్రామాల నుంచి అందే ,కొండాపూర్, అల్వాల్, మిరుదొడ్డి, కాసులబాద్, మల్లుపల్లె, చేప్యాల, కేజీబీవీ, మిరుదొడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈటాలెంట్ టెస్ట్‌లో అందె పాఠశాలకు చెందిన విద్యార్థులు పథమ, ద్వితీయ స్థానాలు సంపాదించడం పాఠశాలకు రావడం గర్వకారణం అని పాఠశాల ఉపాధ్యాయ బృందం కొనియాడారు. విజేతలు 1 ఆర్. అశ్విత, 2 పి.కావ్యలు.వీరికి సర్టిఫికెట్ అందజేశారు.

దౌల్తాబాద్: విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించారన్నారు. ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రం అందజేసి అభినందించడం జరిగిందన్నారు. విజేతలు ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ- షైక్ రహ్మతున్నిసా, ద్వితీయ- ఎస్. స్వస్తిక, తృతీయ - కె.సంతోష. తెలుగు మీడియంలో ప్రథమ-ఎం.భానుప్రసాద్, ద్వితీయ- ఏ.రాంచరణ్, తృతీయ-ఆకాంక్ష, గురుకుల పాఠశాలలోప్రథమ- పి.సాయి తేజ, ద్వితీయ -వి.లోకేష్, తృతీయ - పి.రాహుల్ లు నిలిచారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రకాష్, దొమ్మట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బాసిత్, తదితరులు పాల్గొన్నారు.

కొండపాక:కొండపాక మండల స్థాయిలో సోమవారం కొండపాకలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టులో సిరిసినగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో పాశం నక్షత్ర, ఇరుకుళ్ల హేమ, పుల్ల ఐశ్వర్య తెలుగు మాధ్యమంలో ప్రథమ, స్థానములో ఉల్లెంగెల అనురాధ ద్వితీయ స్థానములో వంపు కావ్య, సముద్రాల రవళి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యం రాజిరెడ్డి, పి.తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి జరిమానా, ఓ వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. వాహనదారులు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి, రూ.15వేలు జరిమానా విధించిందిచమని, ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించామన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 25మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసివిధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో మున్సిపల్ సిబ్బందికి సహకరించండి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

చెత్త సేకరణలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 5,17 వార్డుల్లో ప్రజలకు చెత్త సేకరణపై స్థానిక కౌన్సిల్ సభ్యులు శ్యామల మల్లేశం యాదవ్, లక్ష్మీ కిషన్ రెడ్డిలతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి ముందు కొచ్చే చెత్త సేకరణ వాహనాలకు దగ్గరికి చెత్తను తీసుకొచ్చేముందు తడి పొడి వేరువేరుగా ఇచ్చి సహకరించాలని వారు కోరారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డ్ అధ్యక్షులు, నాయకులు, వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంది

- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. సోమవారం నాచారం టెంపుల్ మాజీ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ ఏర్పాటు చేసిన 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గజ్వేల్ మున్సిపల్ పట్టణంలో ఉన్న వేజ్ నాన్వెజ్ మార్కెట్ చుట్టూ త్వరలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పునాదిరాయి వేస్తామని అన్నారు. దీని ద్వారా చాలామంది చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలుతాయని సొంతంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందవచ్చు అన్నారు. ఈ విషయంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి కృషితో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, మాజీ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ, వైశ్య సంఘం అధ్యక్షుడు బిక్షపతి, ముదిరాజ్ సంఘం నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.

ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి మార్క్ పాలన



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రగతి బాటలో ప్రయాణిస్తుందని, ఆరు గ్యారంటీ అమల్లో సీఎం రేవంత్ రెడ్డి తన మార్క్ పాలనను చూపించారని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. నంగునూరు లో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తనదైన మార్క్ పాలనతో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒకే విడతలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ, ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మూసీ, రివర్ ఫ్రంట్, ఫోర్త్ సిటి, రీజినల్ రింగ్ రోడ్ వంటి పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారనీ, మూసి ప్రక్షాళన లక్ష్యంగా చేపట్టిన మూసి రివర్ ఫ్రెండ్ ప్రాజెక్ట్ మొత్తం హైదరాబాద్ నగరానికి కొత్త కళ తీసుకొని వస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఆరు గ్యారంటీలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, వ్యవసాయానికి ఉచిత కరెంటు వంటి హామీలను నెరవేర్చారని పేర్కొన్నారు.

అబాకస్‌లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అబాకాస్ పోటీలలో విద్యార్థులు ప్రతిభచాటారు. జోనల్ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ యశోద శైలజ, కరస్పాండెంట్ యశోద అంజయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు. జూనియర్స్ విభాగం జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన నీల ప్రవీణ రాష్ట్ర స్థాయికి అర్హత సాదించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు అబాకాస్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సంస్థ తరపున జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. అబాకస్ లో విద్యార్థులకు మెలకువలు నేర్పి పాఠశాల గణిత టీచర్లు ప్రియాంక, నమిత, దివ్యలను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

గాలిపటాల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని పలు గాలిపటాలు అమ్మే దుకాణాలను అటవీశాఖ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. నిషేధిత మాంజాలను దుకాణ యజమానులు అమ్ముతున్నారా అని షాపుల్లో పరిశీలించి, ఎలాంటి మాంజాలను అమ్ముతున్నరో షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ ఇక్రమోద్దీన్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే మాంజాలను ఎవరు కూడా అమ్మకూడదని అన్నారు. ప్రభుత్వం నిషేధించిన మంజాల వల్ల పక్షులకు, మనుషులకు హాని కలుగుతుందని, వాతావరణం కలుషితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు బుచ్చయ్య, రమేష్, చంద్రశేఖర్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

మొదటి ప్రాధాన్య ఓటు వేసి తనను గెలిపించాలని మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఉదయం మార్నింగ్ వాకర్స్‌తో ముఖాముఖి పలు పాఠశాలల యాజమాన్యం స్టాఫ్‌ను, బార్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం, పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. మీ కుటుంబ సభ్యుడిగా మన గజ్వేల్ ముద్దుబిడ్డ గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నాకు ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్, స్టాఫ్ పట్టణ ప్రముఖులు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

దేవస్థానం పాలకమండలిని నియమించకపోవడం సిగ్గుచేటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన పాలకమండలిని నియమించకపోవడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కొమురవెల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకమండలి చైర్మెన్ లేకుండా ఇంతవరకు కళ్యాణం జరగలేదని పాలకమండలినీ నియమించకపోవడం, కేవలం 8 మంది సభ్యులతో డైరెక్టర్‌లను నియమించారని ఇది కొమ్మూరి అవివేకానికి నిదర్శనమన్నారు. ఎంపీ కూడా చూసి చూడనట్టు తనకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. మల్లన్న ఆలయ వ్యవహారాలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినప్పటికీ ఇంతవరకు పూర్తిస్థాయి కమిటీని వేయలేదని కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి లో ఆర్భాటమే తప్ప అభివృద్ధిచేసింది శూన్యమని తెలిపారు. రూ.కోట్ల విలువ చేసే ఆలయ భూములు ఆన్యాక్రాంత మవుతున్న కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు ఇప్పటికైనా దేవాలయం అభివృద్ధి కోసం పాలకమండలిని నియమించి అన్యాక్రాంతం అవుతున్న భూములకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్, మండల నాయకులు బాలకిషన్, సార్ల యాదయ్య ,తాడూరు మల్లేశం, భరత్ పాల్గొన్నారు

పొద్దుతిరుగుడు పంటను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

పొద్దుతిరుగుడు పంటలను పరిశీలించి రైతులకు తగు జాగ్రత్తలు సూచించడం జరిగిందని సంతోష్ కుమార్, బాపురాజు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి గ్రామంలో పొద్దుతిరుగుడు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంకు పురుగు పంటను నష్టం చేస్తుందని, దాని నివారణ కోసం థయోమిథాక్సమ్, లాంబ్డా సైహలోత్రిన్ అనే మందును ఎకరాకు 80 మి.లీ. కలిపి పూత రాకముందే పిచికారి చేసుకోవాలని సూచించారు. పూత సమయంలో పిచికారి చేస్తే తేనెటీగలు తక్కువై దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామి, నర్సయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల కేంద్రంలో పీఆర్టీయూ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి గజ్జల కనకరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సభ్యులు కిషన్ రెడ్డి, భూపతిరెడ్డి, సర్దార్ హుస్సేన్, గోపాల్ రెడ్డి, రాజయ్య, బాల్ రెడ్డి, పాల్గొన్నారు.



విద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర విశేష పూజలు

- విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాటు

నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ బ్రహ్మ యాయవరం చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ వేదపండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష పుష్పార్చన, చండీ హోమం, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యాల కల్పనలో సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ నిమగ్నమైంది.

మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి

-ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందని ఐదో వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గత ఐదు ఏండ్లుగా వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో మున్సిపల్‌తో పాటు వార్డు అభివృద్ధి చెందని పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు వార్డు అభివృద్ధికి సహకరించినట్లు గుర్తు చేశారు. సంగాపూర్, ముత్రాజ్పల్లి తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు , మురికి కాలువ నిర్మాణం జరుగుతున్న అన్నారు. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి కృషితో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆమె చెప్పారు. ముత్రాజ్పల్లి చౌరస్తాను సుందరీకరణ చేస్తున్నామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్న మన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.

17వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

-కౌన్సిలర్ లక్ష్మి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ లక్ష్మి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మున్సిపల్ అభివృద్ధికి వార్డు అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేసిందన్నారు. వార్డులో కొన్ని సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం జరిగిందని మరికొన్ని పనులు చేపడుతున్నామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గత ఐదేండ్లుగా 17వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నమన్నారు. ముత్రాజ్ పల్లి, ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, పాత శివాలయం బస్తీ తదితర ప్రాంతంలో కావాల్సిన అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. వార్డును మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

త్రికుటేశ్వర దేవాలయంలో రామ శివ లిఖిత యజ్ఞం

-భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో రామకోటి సంస్థ ఆధ్వర్యంలో త్రికుటేశ్వర దేవాలయంలో సోమవారం రామ శివ లిఖిత మహాయజ్ఞం జరిగింది. రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహా శివునికి ప్రత్యేక పూజలు చేసి భక్తులచే భజన చేయించారు. అనంతరం మాట్లాడుతూ శృంగేరి పీఠం వారు ఈ మహాయజ్ఞం చేపట్టగా రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు కర్ణాల బాలకృష్ణ, రామగళ్ళ ప్రసాద్, గొడుగు స్వప్న, బాలమణి, బుధవ్వ, సీతారామ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్ విద్యార్థికి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాలలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు. దీనిలో మండలంలోని వివిధ పాఠశాలలకు సంబంధించి తెలుగు, ఇంగ్లీష్ మీడియంకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి పి.వైశాలి టిజిడబ్ల్యూఆర్ఐఈఎస్ తూప్రాన్ గర్ల్స్ పాఠశాల విద్యార్థినికి, ద్వితీయ బహుమతి ఎస్.దశరథ్ టీజీఆర్ఐఈఎస్ తూప్రాన్, తృతీయ బహుమతి కె.అక్షయ్ తూప్రాన్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. తెలుగు మీడియంలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి డి.విశాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లి, ద్వితీయ బహుమతి ఎస్.అమూల్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి, తృతీయ బహుమతి జి.వినయ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్లాంపూర్ విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. మండల స్థాయిలో బహుమతులు గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు జనవరి 4న మెదక్ లో జరిగే జిల్లాస్థాయి సాంఘిక టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనడానికి ఎంపికైనట్లు తెలిపారు. సాంఘిక శాస్త్రం టాలెంట్ లిస్టులో బహుమతులు గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్యం, పి.శారదలు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాస్త్రం ఫోరం అధ్యక్షులు ఎస్.ప్రభాకర్, జి.సిద్ధిరాములు, విజయ, సుభాష్ రెడ్డి, చంద్రం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న వందన, ఇతరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని పీసీసీకి విజ్ఞప్తి చేస్తున్నామని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ, న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్‌లు అన్నారు. సోమవారం పట్టణంలో ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డికి టికెట్ కేటాయించాలని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్‌కి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర విద్యా సంస్థలకు దీటుగా తెలంగాణలో విద్యా సంస్థలు నెలకొల్పి, వేలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను, తక్కువ ఫీజుకు విద్యను అందిస్తూ, యువతకు ఉపాధి కల్పించి తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారన్నారు. అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి, వేలాది మంది పట్టభద్రుల అండదండలున నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొంక రామన్న, ఎస్ కిరణ్ తేజ్, బీసీ నాయకులు చల్పురి విష్ణు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో బొడ్డు రాయి సుందరీకరణకు సిద్ధం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ నడువొడ్డున ఉన్న బొడ్డు రాయిని సుందరీకరణ చేసేందుకు పట్టణ ప్రజల ముందుకు రావాలని మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్ రైతు వేదిక నిర్వహించిన పట్టణ ప్రజల సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇందిరాపార్కు, కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో భాగంగా బొడ్డు రాయి రోడ్డుపైకి వచ్చిందని వారు తెలిపారు. బొడ్డురాయి పునరుద్ధరణ కాకుండా ఉన్నచోటనే సుందరీ కరణ చేయాలని సమావేశంలో తీర్మానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మార్చి చివరి వారంలో బొడ్డు రాయి సుందరీకరణ చేసి వార్షికోత్సవం జరపాలని నిర్ణయించినట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు శ్రీధర్ రావు, రాజశేఖర్ శర్మ, బాలనందశర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మజీద్ కమిటీ చైర్మెన్ మతన్, ఐల సత్యనారాయణ, రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



జనవరి 8న మైనంపల్లి గజ్వేల్ నియోజకవర్గ పర్యటన

- **మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ బాబా**

నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేయాలని మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ బాబా పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 8న మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు చేస్తున్న పర్యటనను పురస్కరించుకొని హైదరాబాదులో ఆయనతో సమావేశమైనట్లు తెలిపారు. హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు కలిసిన వారిలో పీసీసీ కార్యదర్శి నాని యాదగిరి, గోపాల్ రావు పంతులు, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నా ఆశీర్వదించండి

- **ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి**

నవతెలంగాణ-నంగునూరు

ఉపాధ్యాయుల ఆశీస్సులతో ఎమ్మెల్సీగా ఎన్నికైన తాను ఆరేళ్ల పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉపాధ్యాయుల ఆశీస్సులు కోరుతున్నానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి అన్నారు. సోమవారం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వ్యాసభట్టు దయానంద రాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావే శంలో ముఖ్యఅ తిథిగా పాల్గొన్న రఘోత్తమ రెడ్డి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి పోటీ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఆరేళ్లుగా ఉపాధ్యా యులు, విద్యారంగ సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేయడమే కాక ప్రతి ఉపాధ్యాయునికి అందుబా టులో ఉన్నానని చెప్పారు. ఉపాధ్యా యుల తరపున, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసేందుకు మరోసారి తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

